

చేర్యాల: జెండా ఆవిష్కరించిన చైర్‌పర్సన్ స్వరూపరాణి



హుస్నాబాద్: మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ రజిత



కొమురవెల్లి : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తలారి కీర్తన



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అమరవీరులకు నివాళ్లు అర్పిస్తున్న మంత్రి హరీశ్‌రావు తదితరులు

ఆవిర్భావ వేడుకలు అదుర్స్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లాలోని పలు మండలాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలలు, ఎమ్మెల్యేలు, ఆర్డీఓలు, మార్కెట్‌కమిటీ ఛైర్మన్లు, వైద్యాధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీపీలు, పలు పోలీస్టేషన్లలో సీఐలు, ఎస్‌ఐలు, జాతీయజెండా ఆవిష్కరించారు.

– సాక్షి నెట్‌వర్క్



జగదేవ్‌పూర్: జాతీయ జెండా ఎగురవేస్తున్న దృశ్యం



దుబ్బాకటౌన్: ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎమ్మెల్యే రఘునందన్‌రావు తదితరులు



గజ్వేల్‌రూరల్: సీఎం క్యాంపు కార్యాలయంలో వంటేరు ప్రతాప్‌రెడ్డి



ములుగు: ఉద్యాన విశ్వవిద్యాలయంలో వైస్ చాన్స్‌లర్ డాక్టర్ నీరజప్రభాకర్, అధ్యాపకులు



సిద్దిపేటకమాన్: కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్



మర్కూక్(గజ్వేల్): మర్కూక్‌లో



మిరుదొడ్డి: జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న పోలీస్ సిబ్బంది



చిన్నకోడూరు: జాతీయ జెండాకు వందనం చేస్తున్న నాయకులు, అధికారులు

పండగ వాతావరణంలో జరుపుకుందాం

కొండపాక(గజ్వేల్): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మేదినిపూర్ రైతు వేదికల్లో శనివారం నిర్వహించబోయే సమావేశ ఏర్పాట్లను శుక్రవారం రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవిందర్ పరిశీలించారు. సర్పంచ్‌లు పుల్లోజు కిరణ్‌కుమార్‌చారి, బచ్చలి మహిపాల్, ఎంపీటీసీ భూములుగౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టరు పాల శంకర్, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న దేవి రవీందర్

ఓటరు నమోదుపై బీఎల్‌ఓలకు అవగాహన

చేర్యాల(సిద్దిపేట): ఓటరు నమోదు కార్యక్రమంపై బూత్ లెవల్ అధికారులకు అవగాహన కల్పించారు. శుక్రవారం తహసీల్దార్ ఎస్‌కె ఆరీఫా అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణకేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల బీఎల్‌ఓలకు ఓటరు నమోదు, సవరణలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

సోనియాగాంధీ వల్లే తెలంగాణ

బెజ్జంకి(సిద్దిపేట): తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధి అని కరీంనగర్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఇంచార్జి కవ్వంపెల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. బెజ్జంకిలో ఆమె చిత్రపతానికి పాలాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను మరిచిన సీఎం కేసీఆర్

దుబ్బాక: అమరుల త్యాగాలను మరిచి సీఎం కేసీఆర్ నిరుద్యోగులను, ప్రజలను మోసం చేస్తున్నారని దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. దుబ్బాక, దౌల్తాబాద్, రాయపోల్‌లలో జాతీయ జెండా ఎగురవేసి, సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

అక్కన్నపేట : అక్కన్నపేటలో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండలాధ్యక్షుడు జంగపల్లి అయిల్లయ్య, సర్పంచ్ ముత్యాల సంజీవ్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు చింతాల మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): ప్రజల అకాంక్షలను నెరవేర్చిన దేవత కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ అని మండల అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ వీరేశం, పీఏసీఎస్ డైరెక్టరు నర్సింహ్మాచారి, బూరుగు యాదగిరి, శివలింగు సత్యం, తదితరులు పాల్గొన్నారు.



వర్గల్: ఆవిష్కరిస్తున్న సర్పంచ్ సంధ్యజాని

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

వర్గల్(గజ్వేల్): రైతువేదిక వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సర్పంచ్ కటికె సంధ్యజాని ఆవిష్కరించారు. విగ్రహం ఏర్పాటుకు సర్పంచ్ దంపతులు రూ.1,50,000 నిధులు వెచ్చించారు. ఎంపీటీసీ గౌడుగు జనార్దన్, ఉపసర్పంచ్ శ్రీరాం లక్ష్మణ్, పాల్గొన్నారు.

జెండాల తొలగింపుపై నిరసన

సిద్దిపేటజోన్: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించడం పట్ల శుక్రవారం వారు నిరసన వ్యక్తం చేశారు. ఒక దశలో డిగ్రీ కళాశాలలో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని వెళ్తున్న మున్సిపల్ కమిషనర్ సంపత్ వాహనాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమామ్ ఆధ్వర్యంలో అడ్డుకునే ప్రయత్నం చేశారు. అక్కడే ఉన్న టూ టౌన్ సీఐ భిక్షపతి సిబ్బందితో వచ్చి కాంగ్రెస్ నాయకులను పక్కకు తీసుకెళ్లారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ వచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ జెండాలు తీసివేయడం సరి కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మార్కెట్ పనులు సత్వరమే పూర్తి చేయాలి

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలో కొద్ది రోజులుగా కొనసాగుతున్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ చెవిటి లింగం డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. పనులు నత్తనడకన సాగుతున్నాయని, దీంతో చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎండ, వానలో వ్యాపారం చేయలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికైనా త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

సంక్షిప్త వార్తలు

◆ **భవన నిర్మాణానికి నిధులు మంజూరు**

అక్కన్నపేట(హుస్నాబాద్): భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ.20లక్షలను కేటాయించింది. అక్కన్నపేట మండలంలో గొల్లపెల్లి, గొల్లకుంట, గుబ్బడి, దుబ్బతండా, పెద్దతండా, కపూర్‌నాయక్‌తండా, రేగొండలకు నిధులు మంజూరయ్యాయని ఎంపీపీ మాలోతు లక్ష్మీ తెలిపారు.

◆ **ఫిషర్మెన్ మండల అధ్యక్షుడిగా సత్తయ్య**

తొగుట(దుబ్బాక): కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఫిషర్మెన్ మండల అధ్యక్షుడిగా కాన్గల్ మాజీ ఎంపీటీసీ పిట్ల సత్తయ్యను నియమించారు. దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తొగుటలో నియామకపత్రాన్ని శుక్రవారం అందజేశారు.

◆ **దరఖాస్తుల ఆహ్వానం**

మిరుదొడ్డి(దుబ్బాక): ఇండ్ల స్థలాలను కేటాయించడానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ ఉదయశ్రీ తెలిపారు. చెప్యాల గ్రామంలో ఇళ్ల లేని నిరుపేదలు శనివారం సాయంత్రంలోగా తహసీల్దార్ కార్యాలయంలో గానీ, గ్రామ పంచాయతీలో గానీ నేరుగా దరఖాస్తులను అందించాలని కోరారు.

◆ **నేటి నుంచి రేషన్ దుకాణాలు బంద్**

సిద్దిపేటరూరల్: దేశంలోనే అతి తక్కువ కమిషన్‌తో రేషన్ దుకాణాలను నడుపుతూ, నిర్వహణ భారం పెరిగి, ఇబ్బందులు ఎదుర్కొంటున్న రేషన్ డీలర్ల డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా రేషన్ డీలర్ల జేఏసీ అధ్యక్షుడు రవీందర్ శుక్రవారం డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి రెండు నెలల క్రితం 22 ప్రధాన డిమాండ్లతో ఉన్నతాధికారులకు, రాజకీయ నాయకులకు రేషన్ డీలర్ల ఐక్య సంఘాల ఆధ్వర్యంలో జూన్ 5 నుంచి సమ్మె చేపట్టనున్నట్లు నోటీసు ఇచ్చామన్నారు. 22వ తేదీన మంత్రి గంగుల కమలాకర్ రేషన్ డీలర్ల ఐక్య కార్యచరణ సభ్యులతో చర్చలు జరిపి 20 డిమాండ్లను రెండు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటికి పరిష్కరించలేదన్నారు. రేషన్ డీలర్ల డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని వారు తెలిపారు.

◆ **శ్రీమేధా పారితోషికానికి వర్గల్ విద్యార్థి ఎంపిక**



రవికుమార్

వర్గల్(గజ్వేల్): ప్రతిష్టాత్మకమైన శ్రీమేధా చారిటబుల్ ట్రస్ట్ పారితోషికానికి వర్గల్ జడ్పీహైస్కూల్ నుంచి రవికుమార్ ఎంపికయ్యాడు. ట్రస్ట్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాడు. దీంతో అతనికి ఉన్నత చదువులకు అయ్యే ఖర్చులను చదివినంత కాలం (ఫీజు, హాస్టల్ ఖర్చులు సహా) శ్రీమేధాట్రస్ట్ భరిస్తుందని హెచ్‌ఎం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

◆ **బీఆర్‌ఎస్ గ్రామ కమిటీల ఎన్నిక**

తొగుట(దుబ్బాక): బండారుపల్లి, ఎల్లారెడ్డిపేట బీఆర్‌ఎస్ కమిటీలను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల యూత్ అధ్యక్షుడు అరున్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బండారుపల్లి యూత్ అధ్యక్షుడిగా కోల శ్రీనివాస్‌గౌడ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా కోల క్రిష్ణమూర్తి, సోషల్ మీడియా అధ్యక్షుడు నీల స్వామి, ఎల్లారెడ్డిపేట యూత్ అధ్యక్షుడిగా కనికి ప్రవీన్, విద్యార్థి విభాగం షాహీద్ ఇబ్రాయిం, సోషల్ మీడియా అధ్యక్షుడిగా మన్నె బాల్‌రాజులను ఎన్నుకున్నారు.

◆ **నేడు రైతు దినోత్సవం**

నంగునూరు(సిద్దిపేట): మండల పరిధిలోని ఎనిమిది క్లస్టర్ రైతు వేదికల్లో శనివారం రైతు దినోత్సవం నిర్వహిస్తామని ఏఓ గీత తెలిపారు. శుక్రవారం నంగునూరులో విలేకరులతో మాట్లాడారు.